# దేవుని ప్రేమ

## The Love of God

**పాఠ్యోద్దేశము :** మానవుని ప్రేమపై దేవుని ప్రేమ యొక్క ఆధిపత్యమును చూపించుట.

**లేఖనములు :** రోమా 5:5-11.

### పాఠము

మన పాఠము యొక్క పేరులో ఉన్న ప్రేమ అను పదము బైబిలులో "అగాపే" అను గ్రీకు పదము నుండి అనువదించబడినది. ప్రజల సహవాసం కోసం సాధారణముగా వాడుచున్న ప్రేమ అనుపదము బైబిలులో "ఫిలియో" అను గ్రీకు పదము నుండి అనువదింపబడినది. దీని అర్థమేమిటంటే స్నేహితునిగా ఉండుట, "అగాపే" అనగా దేవుని గుణలక్షణముగా వివరించబడెను. అయిననూ, ఈ రకమైన ప్రేమ గుణాన్ని వృద్ధిపరచుకొను సామర్థ్యత మానవాళికున్నది. ఈ రెండు పదములలో ఉన్న వ్యత్యాసమును గ్రహించెదము. "క్రీస్తునందు" పరిశుద్ధాత్మ యొక్క పవిత్ర పరచు పని లేకుండా మానవుడు కలిగియుండగలుగు ప్రేమ యొక్క హెచ్చైన గుణము అని "ఫిలియో" వివరించబడినది (1 థెస్స. 4:7-10; 2 థెస్స. 2:13,14). గత పాఠములో మనము చర్చించుకొనిన మన క్రొత్త లక్ష్యము యొక్క భాగముగా అగాపే వివరించ బడినది. దేవుని నిత్య మహిమయందు అతిశయించుటకు మన నిరీక్షణను నెరవేర్చుటకై దేవుడు ప్రేమిస్తున్నట్లుగా (అగాపే) మనము ప్రేమించుటకు తప్పక నేర్చుకొనవలెను (మత్తయి 5:43-48).

దేవుని ప్రేమకు మనిషి ప్రేమకు గల వ్యత్యాసము ఏమిటి? మన వాక్య భాగములో పౌలు వ్యత్యాసమును తెలియపరిచాడు. 6 మరియు 8వ వచనములో, మనమింకను పాపులమైయుండగానే మన కొరకు చనిపోవుటకు దేవుని ప్రేమ (అగాపే) తన కుమారుని యిచ్చెను. 7వ వచనములో, మానవుని ప్రేమ (ఫిలియో) వివరించబడినది. నీతిమంతుడైన వ్యక్తి కొరకు కాదు కాని, ఒక మంచి వ్యక్తి కొరకు మరొక వ్యక్తి చనిపోవుటకై కారణమవుటకు అది సరిపడినంత ఉద్రేక బలమును కలిగియున్నది.

ఒక మంచి వ్యక్తి కోసం మరొక వ్యక్తి చనిపోవుటం అనేది "మంచి" అను పదము ఏమి సూచిస్తుందంటే అతడు ఏ వ్యక్తి కోసమైతే చనిపోవలెనని ఆశించెనో ఆ వ్యక్తి చనిపోదామనుకున్న వ్యక్తికి లాభదాయకమై యుండి ఉండవచ్చు లేదా ప్రేమించి యుండవచ్చు. దేవుని సహాయంలేని మానవుని ప్రేమలో గల ఉన్నత లక్షణమును ఇది వివరించును. సహోదర ప్రేమ చూపించబడుచోటనే ఇది స్పందించును లేదా లాభము పొందుకొన్న చోటనే ఇది స్పందించును. కాబట్టి, నీతిమంతుడైన ఒక వ్యక్తి కొరకు మానవుడు చనిపోలేడు ఎందుకంటే నీతిమంతుడైన వ్యక్తి అతనికి వ్యక్తిగతముగా లాభదాయకముగా ఉండునవసరము లేదు. మనమొక మినహాయింపును కను గొంటాము. తమ పిల్లల కొరకైన తల్లిదండ్రుల ప్రేమ-సాధారణంగా మానవాళి కొరకైన దేవుని ప్రేమకు సమానంగా ఉంటుంది. దేవుడు ప్రజలందరూ తనకు బిడ్డలుగా ఉండాలని వారిని సృష్టించాడు గనుక ఇది అర్థమవుతుంది. తల్లిదండ్రుల ప్రేమ అనేది ఈ లోకంలో తల్లుల మరియు తండ్రుల స్వాభావిక గుణమైయున్నది. అయిన ప్పటికిని, ఈ తల్లిదండ్రులు అందరూ ప్రేమించాలనుకుంటున్న ప్రేమ గుణాన్ని ఆచరణలో పెట్టరు. ప్రజలు ఎల్లప్పుడూ వారేమి చేయాలని వారికి తెలుసో దానిని చేయరు.

ఒక స్నేహితుని కొరకు చనిపోవుటకు ఇష్టపడు ఒక వ్యక్తి చేత మనము బాగా తాకబడుదుము. కాని దేవుని లక్షణమైన ప్రేమను తిరిగి చూడుము. యేసు క్రీస్తు ఆయన స్నేహితుల కొరకు మరియు బంధువుల కొరకు మాత్రమే సిలువపైన చనిపోలేదు. ఆయనను చంపిన వారి కొరకు సహితం ఆయన చనిపోయెను. ఇది తర్వాత పెంతెకొస్తు దినమున ప్రదర్శింపబడినది. సిలువలోని దేవుని ప్రేమ యొక్క సంపూర్ణ లాభమును ఆయనను చంపుటకు పాలు పంపులు పంచుకున్నవారు పొంది యున్నారు. దేవుడు తన స్నేహితులను మరియు తన శత్రువులను ఒకేలా క్షమించాడు (అపొ. కార్య. 2:38).

ప్రేమ కేవలం క్రియ ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది. దేవుని ప్రేమ (అగాపే) అలాగే మానవుని ప్రేమ (ఫిలియో) యొక్క ఈ లేఖనములలో మనము ఒక ప్రదర్శనను చూచితిమి. స్పందన లేని చోట మానవుని ప్రేమ ప్రేమించలేదు. సరియైన స్పందన లేకపోయినప్పటికిని యేసు రక్తములో దేవుని ప్రేమ "కుమ్మరింప బడినది". సిలువ దగ్గర యేసు ప్రదర్శించిన "అగాపే" పట్ల ప్రేమతో స్పందించుటకై లేదా దేవునికి లాభముగా ఉండుటకై మనము శక్తిలేని నిస్సహాయ పాపులమై యుంటిమి.

ఒకరిని ఒకరము ప్రేమించుకొనవలెనని (అగాపే) యేసు మనకు ఆజ్ఞయిచ్చు చున్నాడు (యోహాను 15:17). మన శత్రువులను ప్రేమించుమని కూడా ఆయన మనకు బోధించుచున్నాడు. ఒక శత్రువును ప్రేమించగల ప్రేమ కేవలము దేవుని ప్రేమ లక్షణమే. ఒక శత్రువునకు ఫిలియో స్పందించలేనిదిగా ఉన్నది, ఎందుకంటె ఇది అనుకూలమైన స్పందనను తప్పక కలిగియుండవలెను. యేసు చెప్పాడు, ఎవరైననూ ఫిలియోను కలిగియుండవచ్చు; కాని దేవుని కుమారులు ఒక హెచ్చైన పిలుపును కలిగియున్నారు (మత్తయి 5:46). "క్రీస్తునందు" ఉన్న మనము దేవుని పోలికలోనికి మార్చబడుటకు వృద్ధి చేసుకొనుటకై పరిపూర్ణమైన వాతావరణమును కలిగియున్నాము. మనము చేరుటకు నిరీక్షించగల ఉన్నతమైన లక్ష్యము ఏమిటంటే మన శత్రువును ప్రేమించుటకు ఒప్పు కొనువారమైయుండాలి. దీనికి చాలా శిక్షణ అవసరం, కాని "క్రీస్తునందు" దేవుడు మనకిచ్చిన సహాయము మరియు నిరీక్షణను బట్టి ఇది సాధ్యమని మనకు తెలుసు.

## సారాంశము

మన రోమా పత్రిక యొక్క అభ్యాసమైన 2వ భాగములో ఈ 11 పాఠములో మనము చదివినదంతటిని రోమా 5:9-11ను ఉపయోగించి సంక్షిప్తపరచెదము. మన సంక్షిప్త వాక్యములలో ప్రాముఖ్యమైన పదము "మరింత". మన వాక్యభాగములో పౌలు దీనిని రెండు సార్లు వాడెను. మనమింకను పాపులమైయుండగానే దేవుడు మనలను బహుగా ప్రేమించి మన కొరకు క్రీస్తు చనిపోవునట్లుగా ఆయన చేసెనని 9వ వచనము చెప్పుచున్నది. ఇది పాపులైయున్న మానవాళి పట్ల దేవుని గుణలక్షణమై యున్నది. అయితే ఇప్పుడు దేవునితో యదార్థముగా చేయబడిన క్రైస్తవులకు దేవుడు తన ప్రేమను మరియు కరుణను చూపించుటకు మనం ఎంతగా ఆశించగలము? నీతిమంతులముగా లెక్కించబడుటకు క్రీస్తు రక్తములో మన విశ్వాసము చేత మనము నీతిమంతులముగా తీర్చబడితిమి. దేవుడు మనలను నీతిమంతులైన కుమారులవలె పరిగణించుచున్నాడు. "ఉగ్రతదినము" అను నొక దినము రాబోతున్నది అది బహు భయంకరము అని మనకు తెలుసు (2వ భాగము, పాఠము-3). ఈ ఉగ్రత పాపుల కోసమైయున్నది. నమ్మకస్తులైన క్రైస్తవులు ఇక ఏ మాత్రము పాపులుగా లెక్కించబడరు. మరింతగా, కాబట్టి, ఇప్పుడును మరియు ఆ దినము వరకును మన పట్ల దేవుని ప్రేమ కొనసాగుతుందని నిశ్చయతను కలిగియున్నాము.

10వ వచనములో, మరలా రచయిత "మరింత" అను మాటను వాడుచున్నాడు. అంటే దేవునితో సమాధానపర్చబడినవారమై మనము ఇప్పుడు మరింత సహాయమును కోరుకొనగలము. మనము ఇప్పుడు "క్రీస్తునందు" దేవునితో ఉన్నాము. క్రీస్తు మన ప్రధాన యాజకునిగా మన కొరకు జీవించుచున్నాడు. మరియు పనిచేయుచున్నాడు. ఆయన మన కొరకు విజ్ఞాపన చేయుచున్నాడు రోమా 8:34 మరియు హెబ్రీ. 7:25-27ను చదువుము. ఆయన జీవించుచున్నాడు. కనుక మరణము నుండి రక్షణ కొరకు యేసు మీద మనము ఆధారపడగలము. ఆయన మనలను నీతియందు నడిపించువాడును మరియు మన శత్రువుల నుండి మనలను కాపాడు రాజైయున్నాడు (హెబ్రీ. 1:8-13).

మనము శత్రువులమై యుండినప్పుడు, మనకు సహాయము చేయుటకు దేవుడు యేసుకు మరణమును అనుమతించెను. అయితే యిప్పుడు దేవుడ్ని ప్రేమించుచున్న మనకు సహాయము చేయుటకు మరెంతగా ఆయన జీవించుచున్న యేసును అనుమతించును? దేవుని ప్రేమ స్వభావముపట్ల మన మనస్సులలో సందేహముండ కూడదు. మనము పాపులమైయుండినప్పుడు, శత్రువులమైయుండినప్పుడు ఆయన తన ప్రేమను కనుపరచెను. అయితే యిప్పుడు మనము "క్రీస్తునందు" సమాధాన పర్చబడి నీతిమంతులమైయున్నాము. కాబట్టి ఆయన మనలను మరింతగా ఆశీర్వదించడా? మనలను ప్రేమించుట కొనసాగించడా? దేవునికి స్తోత్రము, ఆయన తన సన్నిధితో మనలను ప్రేమించుచున్నాడు!

"అంతేకాదు, మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా మనము దేవుని యందు అతిశయ పడుచున్నాము, ఆయన ద్వారానే మనము ఇప్పుడు **సమాధానస్థితి** పొంది యున్నాము" 11వ వచనము. దేవుని ప్రేమ గుణము ఋజువు చేయబడెను. మనము సమాధానము కలిగి దేవుని సహవాసమును ఆనందించగలము. సమాధానపరచుట అను పదము "కటల్లస్సో" అను గ్రీకు పదము నుండి అనువదించబడినది. దీని అర్థము - ఒక మార్పు. ఈ వాక్య భాగములో దేవునితో సంబంధము మారుట - అంటే శత్రుత్వము నుండి స్నేహమునకు మారుట - పాపమునకు బానిస నుండి **దేవుని కుమారు**నిగా మారుట. (గలతీ. 4:7)

దేవుడు మరియు క్రైస్తవుల మధ్యలో ఈ గొప్ప సమాధనపరచుట అనునది వాస్తవముగా మారుటకు, సిలువను ఆధారము చేసికొని దేవుడు రెండు కృపా సిద్ధాంతములను రూపొందించెను. మొదటిగా, వారి విశ్వాసమునకు విధేయులగు మానవాళి కొరకు "**క్రొత్త జన్మ**" మరియు తిరిగి జన్మించిన వారికి యేసుక్రీస్తు రక్తములో "**విశ్వాసము చేత నీతిమంతులుగా తీర్చబడుట**". రోమా 4:25లో రెండూ ప్రకటించ బడ్డాయి. మనము తిరిగి జన్మింపకమునపు మన అతిక్రమముల నిమిత్తమై యేసు చనిపోయెను. మనలను నీతిమంతులుగా చేయుటకై ఆయన లేచెను.

దేవుని జీవనియమమును అతిక్రమించుట చేత క్రైస్తవులు ఇప్పటికిని సమస్యను కలిగియున్నారు. బాప్తిస్మము నందు మనము లేపబడిన తరువాత మనము తిరిగి చావకుండునట్లు మనము తప్పక నీతిమంతులుగా తీర్చబడవలెను. బాప్తిస్మమనే క్రొత్తజన్మ యొక్క చివరి ప్రక్రియలో గత పాపముల నుండి క్రైస్తవులు విడిపించబడిరి (రోమా 6:1-11). పాపము అతిక్రమము మాత్రమే కాదు కాని పాపిపై అది పరిపాలన చేయునదిగా ఉంది (6:6). విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అనునది క్రైస్తవుల కొరకు మాత్రమే పనిచేస్తుంది. మన ఆత్మీయ ఎదుగుదల కొరకు మన సమస్యల నిమిత్తమై మనము మరియు దేవుని పరిశుద్ధాత్మ కలిసి పని చేసే చోట "శిక్షావిధి" లేని వాతావరణమును అది చేకూరుస్తుంది.

ఈ పాఠముల వరుసను ముగించుచుండగా 2వ భాగమును సంక్షిప్తముగా చూద్దాం: "ఆదామునందు" దేవుని ఉగ్రతకు విభిన్నముగా " క్రీస్తునందు" దేవునినీతి మనలో ప్రతి ఒక్కరికి దీని అర్థము ఏమిటి? ఇది తప్పక జవాబు చెప్పబడదగిన ప్రశ్న, ఎందుకంటె దేవుని ఉగ్రత క్రింద నిలబడతాము. లేదా క్రైస్తవులముగా దేవుని నీతికి బానిసలైయున్నాము. మనకు రెండే అవకాశములున్నవి. మనము దేవుని ఉగ్రత క్రింద నిలబడియుంటే, శరీరము యొక్క యిచ్ఛల చేత మన స్వంత వ్యక్తిత్వము మరియు గుణము పాడవుతుంది. మనము తుచ్ఛమైన అభిలాషలను మరియు భ్రష్టమనస్సును వృద్ధి చేసుకుంటాము.

దేవుని నీతి మనకు నడిపింపుగా లేకపోతే, మనం సంతోషాన్ని కలిగియుండలేము. కన్నీటిలో సంతోషమును వెదకిననూ సంతోషము మననుండి దూరమవును. సంతోషమును మనము పొందక పోయిననూ, క్రమక్రమముగా మన భౌతిక శరీరములకు సమాధిని కనుగొంటాము. ఆ సమాధి కొద్ది పాటి విశ్రాంతిని మనకు ఇస్తుంది. ఎందుకంటె సమాధివలె దేవుని ఉగ్రత కూడా నిశ్చయమే. మనము ఉహించని రీతిలో బహుభయంకరముగా దేవుని ఉగ్రత బయలు పరచబడును. చెడును జరిగించు ప్రతి మానవుని ఆత్మ కొరకు శ్రమయు దు:ఖమును ఉంటుంది (రోమా 2:9). దేవుని ఉగ్రత క్రిందే ఈ లోకమును మనము విడిచి పెట్టినట్లయితే, మనము నిత్యము దాని క్రిందే ఉండిపోతాము.

దేవుని ఉగ్రత నుండి పారిపోవుటకు "ఆదామునందు"న్న మనుష్యునికి యేసుక్రీస్తు ఇచ్చిన అవకాశము కేవలం ఆ వ్యక్తి భూమి మీద ఉన్నంత వరకు మాత్రమే ఉంటుంది. అతని లేక ఆమె యొక్క భౌతిక మరణం తర్వాత దేవుని ఉగ్రత మరియు రౌద్రముల నుండి పారిపోవుట కొరకు నిరీక్షణ అనునది లేదు. పాతాళము అనునది బైబిలు దృక్పథము కాదు. లోకంలోని పరిపక్వత చెందిన ప్రజలందరూ తప్పక తిరిగి జన్మించాలి. క్రైస్తవులు "ఆదామునందు / క్రీస్తునందు" ఉన్నప్పటికిని క్రొత్తజన్మ మరియు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అను వాటిని బట్టి, వారు దేవునితో సమాధానమును కలిగియుందురు.

మానవుడు పాపము చేసిన తరువాత దేవుని ఉగ్రత మానవుని పైకి వచ్చిందనేది గుర్తించబడవలెను. ఆయన ఉగ్రతకు గురియగునట్లుగా ఆయన మానవుడ్ని సృష్టించ లేదు. దేవుని ఉగ్రతను ఆకర్షించునది పాపమే. యేసు మన కొరకు చనిపోయెను గనుక దేవుని ఉగ్రత క్రింద మనము మిగిలిపోవలసిన కారణము ఏదియు లేదు. ఆయన మన కోసము మాత్రమే చనిపోలేదు, కాని ఆయన మన కొరకు తిరిగి లేచెను. మనము ఆయన మరణము, సమాధి మరియు పునరుత్థానము నందు విశ్వాసము ఉంచగలిగితే, "ఆదామునందు"న్న దేవుని ఉగ్రతలో నుండి "క్రీస్తునందు"న్న దేవుని నీతిలోనికి వెళ్ళగలము.

దేవుని నీతి, సమస్త ప్రవర్తనను గూర్చిన సత్యము యొక్క కొలతగా ఉన్నది. మన సృష్టికొరకు ఉన్న వాస్తవ ఉద్దేశమును మనము ఇప్పుడు కనుగొనగలము. అది ఏమిటంటే దేవుని కుమారులముగా వృద్ధియగుట. మన స్వంత అర్హతను బట్టి మనము నీతిమంతులము కాము కాని విశ్వాసన్యాయము కొరకు యేసు ద్వారా నీతిని ఒక బహుమానముగా ఇచ్చిన దేవునికి వందనములు.

ఈ గొప్ప రోమా పత్రికను అభ్యసించుట కొనసాగించుచుండగా, మన అంశమును బట్టి సంతోషించెదము. "నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును" రోమా 1:17. మన దైనందిన జీవితములలో మన విశ్వాసము దేవుడ్ని మహిమ పరచునుగాక మరియు మన విశ్వాసము చేత మన మంచి క్రియలు చేయబడునుగాక.

## చర్చకోసం ప్రశ్నలు

1. "లోకములోని ఆదామునందు"న్న మానవుని ప్రేమ (ఫిలియో) యొక్క ఉన్నతమైన గుణము ఏమిటి?
2. మానవుని ప్రేమను మించి దేవుని ప్రేమ (అగాపే) చేయగలుగునది ఏమిటి?
3. దేవుడు ప్రేమించుచున్నట్లుగా (అగాపే) క్రైస్తవులు ఈ భూమి మీద ఉండగా అలా ప్రేమించుట సాధ్యమా?
4. దేవుని ప్రేమ యొక్క ఆధిపత్యమును ప్రదర్శించు మన లేఖనము నుండి ఒక ఉదాహరణ చెప్పుము.
5. ఒక మనిషి మంచి మనిషి కొరకు చనిపోగలడు కాని నీతిమంతుని కొరకు కాదు ఎందుకని?
6. మన ప్రేమను గూర్చి ఇతరులు తెలుసుకొను ఏకైక మార్గము ఏది?
7. మానవుడు తన ప్రేమను (ఫిలియో) చూపించుటకు ఏమి కనుపరచవలెను?
8. "కంటికి కన్ను, పంటికి పన్ను" అను నియమము క్రీస్తునకు పూర్వము ఉండగా మన శత్రువులను ప్రేమించుటకు క్రైస్తవులమైన మనము ఎందుకు ఆశించబడు చున్నాము?
9. మన వాక్య భాగమందలి 9వ వచనము మరియు 10వ వచనములలో "మరింత"అను మాట యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
10. "క్రీస్తునందు" మన పట్ల దేవుడు ప్రేమను కనుపరచుటకు క్రైస్తవులు ఎందుకు తప్పక ఆశించవలెను?
11. ఇప్పుడు క్రీస్తు జీవించుచుండగా క్రైస్తవుని రక్షణ "మరింత" వాస్తవముగా ఎలా ఉన్నదో వివరించుము.
12. రోమా 1:17 - రోమా పత్రిక అంతటికి అంశముగా ఎలా తలంచబడగలదో? వివరించుము.